

4

ఉద్యమ స్పూర్తితో ఉదయించిన సూర్యుడు

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -34 శుక్రవారం 4 ఏప్రిల్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# విధ్వంసం ఆపండి



## గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

### చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్ చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు

### ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం

న్యూఢిల్లీ,,ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. మిగతాది 2లో...

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

### సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
### సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
### బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా



**న్యూఢిల్లీ,**ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
:సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ పక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.మిగతాది 2లో...

# ఆ భూములెవరూ కొనొద్దు

### ఆ భూములు కొనుగోలు చేస్తే నష్టపోతారని హెచ్చరిక
### తాము అధికారంలోకి వచ్చాక వెనక్కి తీసుకుంటామని వెల్లడి
### రియల్ ఎస్టేట్ బ్రోకర్ లా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని మండిపాటు




హైదరాబాద్ ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి నెలకొన్న వివాదంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ భూములను ఎవరూ కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ఎవరైనా కొనుగోలు చేస్తే నష్టపోతారని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కేజీఎఫ్ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. కేజీఎఫ్ భూములు 400 ఎకరాలను గ్రీన్ జోన్ గా ప్రకటించి, ఎకో పార్క్ గా తీర్చిదిద్ది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయూ)కి కానుకగా ఇవ్వాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిపారు.మిగతాది 2లో...

# తీర్పు రిజర్వ్

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

### ముగిసిన ఇరుపక్షాల వాదనలు
### తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం



న్యూఢిల్లీ,ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అంశంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరఫున సీనియర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరఫున సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరఫున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. మిగతాది 2లో...



2లో.

## గచ్చిబౌలి భూములపై కమిటీ

### భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, పొంగులేటితో ఏర్పాటు హెచ్‌సియు, విద్యార్థులు, ప్రజాసంఘాలతో చర్చలు జరపనున్న కమిటీ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## ట్రంప్ సుంకాలపై కేంద్రం

# స్పందించాలి

## : రాహుల్ గాంధీ



### అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్న రాహుల్ గాంధీ

### ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్

### రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన అనురాగ్ ఠాకూర్

ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, అమెరికా సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోతుందో స్పష్టం చేయాలన ఆయన కోరారు.
మిగతాది 2లో...

## కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు..

# కొట్టివేసిన హైకోర్టు

### కేసీఆర్ పై 2011లో రైల్ రోకో కేసు
### తెలంగాణ హైకోర్టులో ఊరట
### కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం



2లో.

# వర్ష బీభత్సము

### ఉరుములు,మెరుపులతో భారీ వాన
### పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
### హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
### ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
### అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్
### నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం







2లో.

# విధ్వంసం ఆపండి

**(మొదటి పేజీ తరువాయి)**
ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై



హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# తీర్పు రిజర్వ్

**(మొదటి పేజీ తరువాయి)**
అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైనదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానించారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు. ఈ క్రమంలో మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్‌ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# వర్ష బీభత్సము

## రాష్ట్రంలో పలుచోట్ల వర్షం

హైదరాబాద్‌ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యురీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి.



స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్‌ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి
వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ ఐఆర్టీ టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా రపూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఆ భూములెవరూ కొనొద్దు

కేజీఎఫ్ భూములు హైదరాబాద్ ప్రజలకు చెందినవని, ఈ భూములను అమ్మే ఆలోచనను మానుకోవాలని ప్రభుత్వానికి కేటీఆర్ హితవు పలికారు. ఈ విషయంలో ప్రభుత్వం వెనక్కి తగ్గే దాకా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ ప్రజల భవిష్యత్తు కోసం బీఆర్‌ఎస్ పోరాడుతుందని తెలిపారు. ఈ మేరకు గురువారం తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ లాగా ప్రవర్తిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓవైపు యూనివర్సిటీ విద్యార్థులు, మరోవైపు పర్యావరణ ప్రేమికులు, ప్రతిపక్షాలు కేజీఎఫ్ భూముల పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్నా రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ విషయంలో బీఆర్‌ఎస్ పార్టీ విధానం స్పష్టంగా వెల్లడించామని, కాంగ్రెస్ పార్టీ విధానం ఏమిటనేది స్పష్టం చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రులు తెలిసీతెలియకుండా మాట్లాడుతున్నారు..కేజీఎఫ్ భూములు నిజంగా ప్రభుత్వానికి చెందినవే అయితే దొడ్డిదారిన ఎందుకు వెళుతున్నారంటూ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. అర్ధరాత్రులు చెట్లను నరికివేస్తున్నారని ఆరోపించారు. మంత్రులు తెలిసీతెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడిందని, కోర్టులు చెప్పినా ప్రభుత్వం వినిపించుకోవడంలేదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో చెట్లను పెంచి రాష్ట్రంలో హరిత విప్లవానికి తెరలేపామని, కాంగ్రెస్ పార్టీ మాత్రం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రకృతి విధ్వంసానికి పాల్పడుతోందని విమర్శించారు.

# సుప్రీం ఆదేశాలను పాటిస్తాం

## స్పష్టం చేసిన మంత్రులు

హైదరాబాద్ ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
సుప్రీంత ఆదేశాల మేరకు నడుచుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ-, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి ఐఈ÷ఖ భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఐ-ష.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది. ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ- వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది. ఫారెస్ట్ ను నాశనం చేసే కార్యక్రమం జరుగుతోంది. చెట్లు-.. నెమళ్ళు.. పక్షులు.. వన్య ప్రాణులు ఉన్నాయి. వంద ఎకరాలను ఎలా కొట్టేశారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సీఎస్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు మంత్రులు స్పందించారు. సుప్రీం ఆదేశాలు పాటిస్తామని అన్నారు.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

**(మొదటి పేజీ తరువాయి)**ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

# గచ్చిబౌలి భూములపై కమిటీ

హైదరాబాద్ ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై మంత్రుల కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు సిఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా ప్రకటించారు. హెచ్‌సియూ యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ, జేఏసి సివిల్ సొసైటీ గ్రూప్, విద్యార్థులు, ప్రజా సంఘాలతో ఈ మంత్రుల కమిటీ సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరిస్తుందని సిఎం రేవంత్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ట్రంప్ సుంకాలపై కేంద్రం స్పందించాలి

**(మొదటి పేజీ తరువాయి)**
ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చైనా మన దేశానికి చెందిన 4 వేల కిలోమీటర్లకు పైగా భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసిందని ఆయన అన్నారు. ఆక్రమిత భూభాగాన్ని త్వరగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం అక్కడి రాయబారి ద్వారా వెలుగులోకి వచ్చిందని తెలిపారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ప్రతిస్పందించారు. ఏ ప్రభుత్వ హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసని అన్నారు. డోక్లాం ఘటన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి ఎవరు సూప్ తాగారో కూడా తెలుసని ఠాకూర్ విమర్శించారు. ఇలాంటి అంశాలను రాజకీయం చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని, గతంలో జరిగిన తప్పిదాలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని నిలదీశారు.

# కేసీఆర్ పై 14 ఏళ్ల నాటి కేసు... కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

## కేసీఆర్ పై 2011లో రైల్ రోకో కేసు తెలంగాణ హైకోర్టులో ఊరట

## కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించిన ఉన్నత న్యాయస్థానం

హైదరాబాద్ ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. ఉద్యమ సమయంలో ఆయనపై నమోదైన రైల్ రోకో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.
2011 అక్టోబర్ 15న ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా సికింద్రాబాద్‌లో రైల్ రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేసి పలువురిని అరెస్టు చేశారు. ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉండగా, కేసీఆర్ పిలుపు మేరకు రైల్ రోకో చేపట్టారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోర్టుకు తెలిపారు. అయితే, రైల్ రోకో జరిగిన సమయంలో కేసీఆర్ అక్కడ లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం, కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.



## కొనసాగుతున్న ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు

### - హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి







**పర్వతగిరి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని వడ్లకొండ గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు గురువారం 2వ, రోజుకు చేరుకున్నాయి. పూజా కార్యక్రమంలో భాగంగా ధ్వజ స్తంభానికి గ్రామస్తులు జలాధివాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విగ్రహాలను గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఊరేగింపు సందర్భంగా మహిళలు మంగళ నీరాజనాలు పట్టారు. వేడుకల్లో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. మాజీ మంత్రికి పూజారులు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. చివరి రోజైన శుక్రవారం ఆలయంలో విగ్రహాలను ప్రతిష్టించడంతో పాటు ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించనున్నట్టు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. ఎర్రబెల్లి వెంట సొసైటీ ఛైర్మెన్ యం. మనోజ్, మాజీ వైస్ ఎంపీపీ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చిన్న పాక శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆమడగాని రాజు, దుర్గ రావు, ఏర్పుల శ్రీనివాస్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



పర్వతగిరి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన శ్రీసాయి విద్యాలయం విద్యార్థి భూక్య తిరుపతి ఇటీవల విడుదలైన నవోదయ ఫలితాలలో జవహర్ నవోదయ స్కూల్ వరంగల్ నందు సీటు సాధించారు. ఈ సందర్భంగా ట్రస్మా వరంగల్ జిల్లా అధ్యక్షులు చల్ల నాగార్జున రెడ్డి అభినందిస్తూ విద్యార్థిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి విద్యాలయం కరస్పాండెంట్ వర్ధన్నపేట ముఖ్య సలహాదారులు గడ్డం వెంకటేశ్వర్లు, ట్రస్మా జిల్లా సహాయ కార్యదర్శి కోడూరు అశోక్ కుమార్, వర్ధన్నపేట జోన్ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి హరి కుమార్ పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మార్వో







వర్ధన్నపేట/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం 18 19 రేషన్ షాపులలో గురువారం వర్ధన్నపేట ఎమ్మార్వో విజయ్ సాగర్ సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రణాళిక బద్ధంగా కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యచరణ ఇలాగే కొనసాగే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. అనంతరం వర్ధన్నపేట మండలం రామవరం గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 14 దివిటీ పల్లి గ్రామంలో రేషన్ షాప్ నెంబర్ 13 లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మార్వో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

### -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





భూపాలపల్లి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమంలో విశిష్టమైన పాత్ర పోషించారని అన్నారు. రైతుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. దోపిడి వ్యవస్థ, వెట్టి చాకిరి విధానాలకు వ్యతిరేకంగా యువతను కూడగట్టుకుని దొరలు, భూస్వాములపై పోరాటం చేశారని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని ఆయన ఆశయాలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి శైలజ, యాదవ, ఇతర కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల ప్రాణాలంటే

# ఆర్టీసీకి లెక్కలేదా?

- బస్సులను పూర్వం సైడ్ మిర్రర్లతోనే నడుపుతారా?
- వెనకాల ఎవరొస్తున్నారో డ్రైవర్లకు తెలియొద్దా?
- మరికొన్ని బస్సులకు వెనకాల వ్యాపిస్తున్న పొగెంటి?





**హనుమకొండ/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):** ఆర్టీసీ యాజమాన్యానికి ప్రయాణికుల ప్రాణాలంటే లెక్కలేకుండా పోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనంగా బస్సులకు పూర్వం అమర్చిన సైడ్ మిర్రర్లతోనే బస్సులో నడిపిస్తున్నారు. దీంతో హైవే రోడ్లపై అతి వేగంగా ప్రయాణిస్తున్న అనేక వాహనాలు అదే సైడ్ మిర్రర్లో చూసి బస్సును డ్రైవర్ కంట్రోల్ చేసుకోవాలి. ఎప్పుడో పూర్వం అమర్చిన మిర్రర్ ల ఏం కనిపిస్తుంది? అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే డ్రైవర్, కండక్టర్ల పైనే మొట్టమొదటిగా ప్రభావం పడుతుంది. బస్సులో సుమారు 36 మంది ప్రయాణికులు ఉంటారు. వారంతా బస్సు ప్రమాదానికి గురై, ఏదైనా రిపేరు సమస్య వచ్చిన డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా సమయం వృధా అయ్యిందని, వెనక ముందు చూసుకోకుండా డ్రైవర్ కండక్టర్లపై విరుచుకుపడతారు. ఆ తరువాత ప్రయాణికులు ఆర్టిసి యాజమాన్యానికి ఫిర్యాదు చేస్తారు. వారికేదో తెలియనట్లుగా ప్రయాణికులు భావిస్తారు. ఆర్టీసీ బస్సు సంప్రదించడం వల్ల సమయం వృధా అయ్యింది. నిర్లక్ష్యపు డ్రైవర్, కండక్టర్లపై చర్యలు తీసుకోవాలంటూ ప్రయాణికులు ఫోన్లో మాట్లాడతారు. అలాంటి ఫోన్లను యాజమాన్యం రికార్డు చేసుకుని డ్రైవర్ అప్రమత్తంగా లేని కారణంగా ప్రమాదం జరిగిందని, లేదా రిపేర్ అయ్యిందని చార్జి సీట్ వేస్తారు. ఇంకా ప్రమాదం ఎక్కువ నష్టాన్ని కలిగిస్తే సస్పెండ్ చేస్తారు. ఇప్పటి వరకు మేనేజింగ్ తీరు ఇలా నడుస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### కేవలం ఆర్టీసీకి కావలసింది లాభాలు మాత్రమేనా?

బస్సులకు కావలసిన నాణ్యమైన మెటీరియల్, బస్సు కండిషన్ తో పని లేకుండా పంపిస్తే ఎలా? ఏదైనా ప్రమాదం సంభవిస్తే మళ్ళీ డ్రైవర్ అప్రమత్తంగా లేరని గుర్తిస్తారు అంతేనా? ఆర్టీసీకి కావలసింది కేవలం లాభాలు మాత్రమేనా? సురక్షితమైన ప్రయాణం అవసరం లేదా? ఫిట్టుగా లేని బస్సులు పంపించి ప్రయాణికుల ప్రాణాలపై పట్టింపులేని విధంగా వ్యవహరిస్తారా? అంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

### బస్సు వెనకాల ఘోరమైన నల్లని పొగ



ఇప్పటివరకు డిపోలో స్క్రాప్ బస్సులు నడిపిస్తున్నారు అనడానికి నిదర్శనంగా ఓ బస్సు నుంచి నల్లటి పొగ వెలువడుతోంది. వెనకాలే ప్రయాణం చేస్తున్న ఇతర వాహనదారులకు ప్రయాణం ఆటంకంగా మారింది. ప్రయాణించాలంటే దారి కనిపించే ప్రసక్తి లేదు. ఇట్టి విషయమై ఓ ద్విచక్ర వాహన దారుడు బస్సు స్టేజి వద్ద ఆపి ఉండగా వెళ్లి డ్రైవర్ ని మందలించాడు. దీంతో ఆ డ్రైవర్ మాట్లాడుతూ గత మూడు రోజులుగా మెకానిక్ రిపేర్ చేస్తానని చెప్పి చేయడం లేదని ఆయన బదులిచ్చారు. ఇంత నిర్లక్ష్యంగా మెయింటెనెన్స్ లేకుండా బస్సులు రూట్ పైకి పంపిస్తే, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు మళ్లీ డ్రైవర్ పైనే చర్యలు తీసుకుంటారా? వేరే అవకాశం లేదు. ఎందుకంటే ఆర్టీసీ వ్యవస్థలో డ్రైవర్ కండక్టర్లు మాత్రమే బలయ్యారు తప్ప డిపో నిర్వాహకులు బలైన సందర్భాలు లేవన్న వాదన వినిపిస్తోంది.





### డ్రైవర్ ఎలా అప్రమత్తంగా ఉంటాడు?

ఆర్టీసీ వ్యవస్థలోకి వచ్చే ముందు డ్రైవర్లకు ట్రైనింగ్ ఇస్తారు. డ్రైవింగ్ పర్వాలేదు అంటూ నిర్ధారించిన తర్వాతే అతనికి బాధ్యతలు ఇస్తారు. ఆర్టీసీ బస్సు నడిపే డ్రైవర్ అప్రమత్తంగా లేకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఎలా నిర్ధారణ చేస్తారు? అంటే వారు ఇచ్చిన ట్రైనింగ్ లోపమా? లేక బస్సులు ఫిట్ గా లేకపోవడమా? ఇలా అనేక అనుమానాలు దారి తీస్తున్నాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### వరంగల్ 1, వరంగల్ 2 డిపోల్లో ఫిట్ గా ఉన్న బస్సులెన్ని?

హనుమకొండ బస్టాండ్ లోనే వరంగల్ 1, వరంగల్ 2 డిపోలు ఉన్నాయి? అందులో ప్రయాణానికి ఎన్ని బస్సులు అనువుగా ఉన్నాయి? మొన్న వచ్చిన ఎలక్ట్రిక్ బస్సులు, ఏసీ బస్సులు మినహాయించి మిగతా బస్సుల్లో సగానికి సగం స్క్రాప్ బస్సులున్నాయని ప్రచారం జరుగుతుంది. పండగ సమయంలో ప్రక్కన పెట్టిన స్క్రాప్ బస్సులు పాయింట్ పైకి తీసుకువస్తారని తెలుస్తుంది.





## ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





భూపాలపల్లి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని టీ హబ్, సెంట్రల్ డ్రగ్స్ స్టోర్, ఎన్.సి.డి సెంటర్, డైస్ బిల్డింగ్ ను పరిశీలించి తదుపరి వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే స్కాన్ మిషన్ కోసం ఆసుపత్రి సూపరింటెండెంట్ తో కలిసి పరిశీలించి టీ హబ్ లో ఒక గదిని ఎన్.సి.డి సెంటర్ ఏర్పాటు చేసిన గదులను గుర్తించారు. టీ హబ్ లో రోగుల పట్టికను పరిశీలించి టీ హబ్ లో జరుగుతున్న పరీక్షల గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డ్రగ్ స్టోర్ లో నిల్వ ఉన్న మందుల గురించి వివరాలు అడిగి రిజిస్టర్ ను పరిశీలించారు. జిల్లాలో ఆసుపత్రులకు వైద్య సేవలకు వచ్చే ప్రజలకు అనుగుణంగా సీజనల్ వ్యాధుల మందులు, యాంటీ బయోటిక్స్ ఇతర అత్యవసర వ్యాక్సిన్లను, మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. పక్కనే ఉన్న డైస్ బిల్డింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు అనువుగా ఉంటుందో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించి ఆసుపత్రిలో జరుగుతున్న సేవలు, సౌకర్యాలు, సిబ్బంది తదితర అంశాలపై చర్చించారు. ఆసుపత్రిలో కావలసిన అవసరాలపై నివేదికలు అందించాలని ఆసుపత్రి పర్యవేక్షకుడిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరిన్ టెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై సన్నాహక సమావేశం

### - మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి





భూపాలపల్లి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలో నిర్వహించనున్న రజతోత్సవ వేడుకలపై గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పాల్గొన్ని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించే రజతోత్సవ వేడుకలకు భూపాలపల్లి నియోజకవర్గం నుండి దాదాపు 20 నుండి 30 వేల మంది కార్యకర్తలు పాల్గొనేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ మీకు ఏర్పాటు చేసిన వాహనాలలో సభా స్థలికి 30 నిమిషాల ముందే చేరుకునేలా చూడాలని, ఇది ఎండాకాలం కాబట్టి ప్రతి వాహనంలో వాటర్ మరియు ఆహార పదార్థాలు (పులిహోర వంటి) ఏర్పాటు చేసుకోవాలని. కార్యకర్త ఇంటి దగ్గర నుండి బయల్దేరి సభకు మళ్ళీ తిరిగి ఇంటికి చేరుకునే వరకు మనమే బాధ్యత తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని కోరారు. ఏప్రిల్ 27వ తేదీన ఉదయమే ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణ చేసి సభకు బయలుదేరాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, అనుబంధ సంఘ నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ స్ఫూర్తితో ఉదయించిన సూర్యుడు

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

- అణగారిన వర్గాలకు మార్గం చూపిన యోధుడు
- డప్పుల మోతను నిర్దేశించిన దండోరా దళపతి
- దిక్కుమాలిన బ్రతుకులకు ధీన బంధువు
- మారుమూల ప్రాంతాలకు ఉద్యమనేర్పరి
- ప్రభుత్వాలకు మార్గం చూపిన మార్గదర్శి
- వినూత్న పోరాటాలకు ఆదర్శప్రాయుడు
- 30 సంవత్సరాల అలుపెరగని పోరాట ప్రయాణం
- ఎబిసిడి వర్గీకరణ సాధించిన మహాత్ముడు
- భవిష్యత్తు తరాలకు పునాదులు వేసిన పుణ్యమూర్తి
- మాదిగ జాతి మహోన్నతకు మూల పురుషుడు

**వరంగల్/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):** ఇక్కడో అక్కడో ఎక్కడో ఎప్పుడో ఎవ్వరో పుడతారు. భారతదేశానికి స్వాతంత్ర్య సాధనాకు ఎందరో మహానుభావులు యుద్దాలు చేసి వీరత్వాన్ని ప్రదర్శించారు. మరికొందరు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా భారతావని కోసం అమరులైనారు. ఆనాటి త్యాగాల ఫలితమే నేటి స్వాతంత్ర్య జీవన విధానమని చరిత్ర చెబుతుంది. అలా ప్రాణత్యాగం చేసి భవిష్యత్తు తరాలకు మార్గదర్శనం చేసిన వ్యక్తుల మహోన్నతను కీర్తిస్తూ అనేక వ్యాసాలు రాశారు. అలాంటి చరిత్ర పుటల్లో నుంచి పుట్టుకొచ్చిన వ్యక్తి శక్తిగా మారాడు. యావత్తు మాదిగ జాతిని జాగృతం చేయడానికి తన జీవితాన్ని ఫణంగా పెట్టిన మహోన్నత శక్తి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కీర్తించబడుతున్నారు. అణగారిన వర్గాలు అణిచివేయబడుతూ మాదిగలమని చెప్పుకోవడానికి భయపడుతున్న పరిస్థితిని రూపుమాపిన దళిత దళపతి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉద్యమ స్పూర్తికి నిర్వచనంగా నిలిచారు. చీకటి బ్రతుకుల్లో వెలుగులు ప్రకాశింపజేసిన సూర్యుడు కృష్ణ మాదిగ. మాదిగలను కులం పేరుతో ఎవరైనా దూషించి మాట్లాడడం కాదు. మాదిగ కులం పేరు వింటేనే వణుకు పుట్టేలా ప్రభుత్వాలను మెప్పించి, ఒప్పించి మహాజన నేత మందకృష్ణ మాదిగ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ ఆచరణలోకి తీసుకువచ్చారు. పోరాట ఫలితంగా యావత్ మాదిగ జాతికే రక్షణ కల్పించారని మహాజనులందరికీ నూతన ఉత్సాహం నెలకొంది. అప్పటి నుంచి మాదిగ అనే పదానికి ఓ అవశ్యకత ఏర్పడింది. అగ్రవర్ణాలు తక్కువ చేసి మాట్లాడే అవకాశమే లేకుండా హడలిపోయే పరిస్థితిని ఆయన రూపొందించారు. అనగారిన వర్గాలుగా గుర్తించబడి, అప్పటి వరకు అనేక అవమానాలను చవిచూసిన జీవితాల్లో నూతన ఒరడి మొదలైంది. అణగారిన వర్గాలకు ఉద్యమస్ఫూర్తితో మార్గం చూపిన యోదులుగా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నిలిచారు.



### మ్రోగిన దండోరా విజయభేరి

ప్రతి గ్రామంలో దండోరా వేసి గ్రామ ప్రజలకు గ్రామ పంచాయతీ సమాచారం ఇవ్వడం మాత్రమే కాదు, అదే దండోరా మోతతో హక్కులను సాధించుకోవచ్చని దళిత దళపతి నిర్దేశించారు. వేయి గొంతులు లక్ష డప్పులు అనే నినాదంతో దండోరా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తలపెట్టిన దండోరా కార్యక్రమం ప్రపంచాన్ని సైతం ఆలోచింపజేసేలా కార్యచరణ రూపొంచించారు. యావత్తు మాదిగల పోరాట విధాన శైలిని అనుసరించేలా మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ప్రణాళిక చేశారు. రోజురోజుకు ఉధృతంగా మారుతూ రూపాంతరం చెందుతున్న దండోరా విజయభేరి గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పరిస్థితుల ప్రభావం భారంగా మారక మునుపే ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ బిల్లును ఆమోదించింది. దళిత జాతికి చెందిన యువతి యువకులు డిగ్రీలు సాధించి, ఉన్నతమైన చదువులు అభ్యసించి, ఉద్యోగాలు లేక వెలవెలపోతున్న యువతరాన్ని గుర్తించిన కృష్ణ మాదిగ ఉద్యమానికి శంఖం పూరించారు. దాదాపు 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో అమరులైన వారి త్యాగాలకు, ఏబిసిడి వర్గీకరణను సాధించి, దండోరా విజయభేరి మోగించారు. సాధించిన విజయాన్ని ఆయన అమరులకు అంకితమిచ్చారు.

### ప్రజా ప్రయోజనాలకు సలహాలు, సూచనలు

మహాజనుల అభ్యున్నతి కోసం దండోరా పోరాటాలు మారుమూల ప్రాంతం నుంచి ప్రారంభించారు. దిక్కుమాలిన బ్రతుకులీడుతున్న దీనులకు బంధువుగా కృష్ణ మాదిగ నిలిచారు. ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు, రిజర్వేషన్లను సాధించారు. అలుపెరుగని పోరాటంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల సామాజిక పెన్షన్ పెంపు కొరకై పోరాడి, విజయం సాధించారు. రేషన్ కోటా పెంచాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి ఉద్యమించారు. ఆకలికేకల నినాదంతో పాదయాత్ర చేపట్టి, బియ్యం కోట పెంపుదలకు కారకులైనారు. ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ చట్టాన్ని నీరుగారుస్తే దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేసుకుని వరంగల్ వేదికగా మార్చారు. దళిత, గిరిజనుల సింహ గర్జన భారీ బహిరంగ సభ ఏర్పాటుకు దారి తీసింది. దేశ వ్యాప్తంగా ఎంపిక చేయబడిన దళిత, గిరిజనుల ప్రధమ నాయకత్వాన్ని సభకు రప్పించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించేలా వారు కృషి చేశారు. మహిళల రక్షణ కొరకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ కావాలని డిమాండ్ చేశారు. హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో ముస్లింలకు అండగా మహాజన శక్తి మంద కృష్ణ మాదిగ నిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా గుండె జబ్బు ఉన్న చిన్నారులు మరణిస్తున్నారు. అలాంటి చిన్నారి పిల్లలకు గుండె జబ్బు ఫ్రీ ఆపరేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆనాడు మంద కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం అమలులోకి వచ్చిందన్న సాక్ష్యం యావత్తు ప్రజానీకానికి తెలిసిన విషయమే. ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా విన్నారులతో పాటు పెద్దలకు ఉపయోగకరంగా మారి, ఎంతోమంది ప్రాణాలకు ఆ పథకం అండగా నిలిచింది. ఇలా ప్రజా సౌకర్యార్థం, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వాలకు అనేక సలహాలు, సూచనలు చేస్తూ మార్గదర్శిగా పేరొందారు.




### ఆయన జీవితం జాతికి అంకితం



దళిత కుటుంబంలో పుట్టి, అవమానాలను గమనించి, జాతి ఔన్నత్యం కోసం, నిరుద్యోగులుగా మిగిలిపోయిన యువతరం, గుండె జబ్బుతో బాదింపబడుతున్న చిన్నారుల మరణాలు, ప్రజలకు ప్రయోజనంగా ఉండేలా ప్రభుత్వాలకు సలహాలు, సూచనలు ఇవ్వడం, ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆచరణలోకి తీసుకురావడం, యావత్తు దళిత జాతికి చెందిన చిరకాల ఆకాంక్ష ఏబిసిడి వర్గీకరణ సాధించడం ఇలా అనేక ప్రజా ప్రయోజనాల కోసం అణగారిన వర్గాల అభివృద్ధికై ఆయన జీవితాన్ని అంకితం ఇచ్చారని ఎంఎస్పి రాష్ట్ర నేత, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ కొనియాడారు.

### ఆదర్శంగా నిలిచిన మందకృష్ణ మాదిగ

మారుమూల గ్రామాల నుంచి ఉద్యమ స్ఫూర్తిని మేలుకొల్పి, జాతి కోసం, రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం ఉద్యమించిన ఆదర్శప్రాయుడు, హక్కుల సాధన కోసం ఉద్యమించిన సాధకుడు, అలసిపోయిన జీవితాలకు నేర్పరిగా నిలిచారు. జనాభా తమాషా ప్రకారం ప్రాధాన్యతను కల్పించాలని ఉద్యమ స్ఫూర్తితో ప్రజా ప్రయోజనాలను సాధించి పెట్టిన మహనీయుడు, మాదిగ జాతి మూల పురుషుడు మందకృష్ణ మాదిగ అంటూ ఆయనను కొనియాడుతున్నారు. అణిచివేతకు గురైన మాదిగ జాతిని, జాతి యొక్క ఆత్మ గౌరవాన్ని పెంపొందించేలా కృషిచేసిన పుణ్యమూర్తి, మాదిగ జాతి మహోన్నతుడు, ఉద్యమ స్ఫూర్తితో ఏబిసిడి వర్గీకరణను సాధించి, భవిష్యత్తు తరాలకు పునాదులు వేసిన పుణ్య పురుషుడు, ఆదర్శప్రాయుడైన మందకృష్ణ మాదిగ పోరాట ప్రయోజనాలు వరంగల్ జిల్లాలో సంచలనం సృష్టిస్తున్నాయి.

# హెచ్ సీ యు పక్కన ఉన్న భూములపై ప్రతిపక్షాలు
# కావాలనే రాజకీయం చేస్తున్నారు

**-ఆ భూములు ప్రభుత్వానివే అని హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది.**

**-సన్న బియ్యం పంపిణీ ద్వారా 3వేల కోట్ల అదనపు భారం పడుతుంది.**

**-రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 6వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధికి ఆర్థిక సహాయం అందజేస్తున్నాం.**

**-మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ధర్మసాగర్/ ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త) :కేంద్ర మంత్రులు పరిపాలన పై కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ది చేకూరానుందని తెలిపారు. ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున మొత్తం బియ్యం పంపిణీకి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5వేల 500కోట్లు అని తెలిపారు. కానీ బండి సంజయ్ అనే కేంద్ర మంత్రి కిలో 40రూపాయలు అయితే 30రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే 10రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కనీస అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీజేపీ ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల ప్రేమ ఉంటే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసి వారి చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మంచి పని చేస్తే చేయూత ఇవ్వాలని అంతేకాని విమర్శలు చేయకూడదని హితవు పలికారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హెచ్ సీ యు భూములు ప్రభుత్వానివే అని చెప్పిన కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రభుత్వానికి కావు అనడంలో రాజకీయం తప్ప మరొకటి లేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడికి వెళ్ళినా అప్పు పుట్టే పరిస్థితి లేదని తెలిపారు. ఆ భూములను అమ్మడం ద్వారా వచ్చే డబ్బు తో పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని ప్రత్నిస్తుంటే ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. గత 10ఏళ్ల కాలంలో లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందని, కాళేశ్వరం నుండి నీటిని తీసుకోకుండానే అత్యధిక సంఖ్యలో వరి ధాన్యం పడించిన్నట్లు వెల్లడించారు. 5వేల కోట్ల పూర్తి చేసే దేవాదులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత లిస్టులో తీసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అదించడమే ఎజెండా పని చేస్తున్నాని స్పష్టం చేశారు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్, ఎర్రబెల్లి శరత్, రొండిరాజు, పాష తదితరులు ఉన్నారు

## దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



వరంగల్/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): వరంగల్ ములుగు రోడ్డు దగ్గరలోని దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని గురువారం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామిని దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దత్త విజయానంద తీర్థ స్వామిజీ ఆశీర్వాదం తీసుకున్నారు.

## లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ

**- అందజేసిన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



**హసన్ పర్తి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు తానే స్వయంగా సన్న బియ్యం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించాలని అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమేనని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని పేర్కొన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని వివరించారు. బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో సత్తుపల్లి మున్సిపాలిటీ ముందంజ




సత్తుపల్లి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): 2024- 25 సత్తుపల్లి మున్సిపాలిటీ ఆస్తిపన్ను వసూళ్లలో ముందంజలో ఉంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి 86.76%, ఇల్లెందు 82.40, మధిర 75%, కొత్తగూడెం 73.90, పాల్వంచ 65.66, మణుగూరు 61.98, వైరా 52.46% పన్నులను వసూలు చేశాయి. ఆస్తి పన్ను చెల్లించకుండా మొండికేసిన వారికి జప్తు నోటీసులు జారీ చేయడం, నల్లా కలెక్షన్ తొలగిస్తామని హెచ్చరికలు జారీ చేయడం మైక్ ద్వారా ప్రచారం చేయడం ద్వారా మొండి బకాయిదారులు సైతం పన్నులు చెల్లింపులు జరిగాయి.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



రాయపర్తి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రానికి చెందిన పిల్లి కృష్ణ కాంత్ ఇటీవల చెరువులో పడి మరణించగా వారి దశ దిన కర్మ కార్యక్రమంలో గురువారం బి ఆర్ ఎస్ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపిణీ చేసిన 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రా%శీ%చందర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,చిన్నల ఉప్పలయ్య, గబ్బేట యాకయ్య, ఎండీ యూసఫ్, గుడ్ల గురునాథం, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం, కిషోర్, ఐత రవి, పిరని రాజు, అశోక్, పిరని రవీందర్, గారే నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దవాళ్ళు... పేదవాళ్ళు అనే తేడా లేకుండా అందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ.

**-రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట -మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



ధర్మసాగర్/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శ్రీకారం చుట్టారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు.
హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయగిరి, ముప్పారం, ధర్మసాగర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మాకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతీ ఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన ఎన్టీ రామారావు గారు ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడానికి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాయలు కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు ఉంటాయని తెలిపారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి నియోజకవర్గంలో ఎం పనులు చేశాడో మీ అందరికీ తెలుసని అన్నారు.ఎన్ని ఏళ్ళు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు కాబట్టి నేను ఒక్కొకట్టిగా సమస్యలు పరిష్కరిస్తున్నానని తెలిపారు. ఆయన లాగా నేను పదవులు అమ్ముకోలేదు, పథకాలు అమ్ముకోలేదని నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ప్రతీ గ్రామాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసమే అహర్నిశలు కృషి చేస్తున్నానని వెల్లడించారు. నీతి నిజాయితీతో పని చేస్తున్నాని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధికి కలిసి రావాలని కోరారు. వచ్చే ఏడాది లోపు నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు





అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రదాయిని దేవాదుల ఎత్తిపోతల పథకం అని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గప్రజల ఋణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్ డి ఓ తాసిల్దార్ సదానందం ఎంపీడీవో అనిల్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



కల్లూరు/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి కోర్లగూడెం చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో కోర్లగూడెం, పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయితీల నందు సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలని ప్రారంభించిన అనంతరం కోర్లగూడెం చైర్మన్ కీసర వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్ళు లేకుండా శుభ్రపరచాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు, చెల్లింపులలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆన్ లైన్ విధానాన్ని తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసి నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలోనికి ధాన్యం డబ్బులు జమచేయబడునని అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు జోనబోయిన గోపాల్ రావు, కీసర కృపా,వణుకూరి కృష్ణ రెడ్డి,అంకిరెడ్డి నాగిరెడ్డి, గుమ్మ వెంకటేశ్వరావు.,మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వార్డు సభ్యులు గొల్లమందల రవికాంత్, కృష్ణారెడ్డి,కీసర శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కీసర బుజ్జిరెడ్డి,ఉబ్బన రవీంద్ర, మారీదు చిన్ని, కట్టా వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ శివాజీ,నాగేశ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ప్రధాన మంత్రి ఫొటో ఏర్పాటు చెయ్యాలి




కల్లూరు/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): రేషన్ షాపుల్లో ప్రధాన మంత్రి ఫొటో ఏర్పాటు చెయ్యాలని గురువారం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గూమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో కల్లూరు మండలం తాసిల్దార్ కి వినతి పత్రంఅందజేశారు. ప్ర సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందించడం జరుగుతుందని. ఉచిత సన్న బియ్యం అందించే చౌక దుకాణాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో పెట్టుటలన్నారు. లబ్ధిదారులకు ఇచ్చే బిల్ రిసిప్ట్ విషయంలో దుకాణదారులు అలసత్వం వహిస్తున్నారని,ప్రధానమంత్రి ఫోటో, రిసిప్ట్ విషయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్న చౌక దుకాణదారులు ఈ నిబంధనను తుంగలో తొక్కుతున్నారు.ఈ విషయమై కల్లూరు మండలం తాసిల్దారు, ఈ నిబంధనను తుంగలో తొక్కే దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండవ వెంకట్రామిరెడ్డి, జాల అప్పారావు, కల్లేపల్లి భీమరాజు, రెడ్డి వినయ్ దొడ్డపునేని వెంకటేశ్వరరావుతుమ్మలపూడిపుల్లారావు దేవర రమేష్ బానోతు రాజ్ కుమార్ బానోతు రామకృష్ణ చెన్ను వెంకటేశ్వరరావు ఆనంగి నరసింహారావు గుండపనేని అనిల్ కుమార్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మండల ప్రత్యేక అధికారి నాగమణి**



రాయపర్తి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని రేషన్ కార్డు లభిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి నాగమణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనిలో సన్న బియ్యం పథకాన్ని ఎంపీడీవో కిషన్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నాగమణి మాట్లాడుతూ రేషన్ కార్డు ఉన్న ప్రతి లబ్దిదారునికి సన్న బియ్యం అందించాలని అన్నారు.ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్,ఆర్ఐ చంద్రమోహన్,టీపీసీసీ మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మాజి రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,ఎండీ నయీమ్,గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,కుంట రమేష్,పోగులకొండ వేణు,గారే బిక్షపతి, ఎండి ఉస్మాన్,ఎండీ గౌస్ ఖాన్,ఎండీ రఫిక్, పిరని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాల లో మిడ్ డే మీల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మట్టా దయానంద్.







సత్తుపల్లి/ఏప్రిల్3(జర్నలిస్టు వార్త): జె వి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,అధ్యాపకుల సహకారంతో నెల రోజులు "మిడ్ డే మిల్స్" కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. విద్యార్థులతో కలిసి భోజనంభోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు చల్లగుళ్ళ నరసింహారావు,దొడ్డా శ్రీనివాసరావు,పట్టణం కాంగ్రెస్ నాయుకులు కమల్ పాషా,సారధి రెడ్డి, పట్టణం కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ఓ చారిత్రక నిర్ణయం



రాయపర్తి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):పేద,ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ సన్న బియ్యం అందించాలన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయం చారిత్రక నిర్ణయానికి శ్రీకారం చుట్టారని టీపీసీసీ మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంతో పాటు మండలంలోని గన్నారం,ేకషపురం, కొండూరు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని వినియోగించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగమణి,ఎంపీడీవో కిషన్,డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్ఐ చంద్రమోహన్, ఏ ఓ వీరభద్రం,ఎం పీ ఓ ప్రకాష్,కాంగ్రెస్ నాయకులు ఆకుల సురేందర్ రావు,ఎండీ నయీమ్,యాకుబ్ నాయక్,కాజా,మచ్చ రమేష్, గారే బిక్షపతి,కుంట రమేష్, నర్సింహ మూర్తి,ఎండీ రఫిక్,ఎండీ గౌస్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుంచి కిందపడిన గీత కార్మికుడు కి గాయాలు



గణపురం/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రానికి చెందిన గడ్డమీది వెంకటేశ్వర్లు కల్లుగీత కార్మికుడు రోజు వారి వృత్తిలో భాగంగా తాడిచెట్టు ఎక్కుతుండగా గురువారం ప్రమాదవశాత్తు జారి కిందపడినట్లు గీత కార్మికులు తెలిపారు.ఈ సందర్భంగా తోటి మిగతా కార్మికులు చూసి హటావుటిన హాస్పటల్ కు తీసుకుపోగా సీరియస్ గా ఉన్నాడని, వరంగల్ కు తీసుకుపోవాలి అనితెలిపారు తక్షణమే వరంగల్ లో ఉన్నటువంటి గార్డెన్ హాస్పిటల్ కి తీసుకొని పోవడం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో గీతకార్మికుడైనా గడ్డమీది వెంకటేశ్వర్లు కి ప్రక్కటేముకలు,తొంటెముక, వెన్నుముక,భుజం ఎముకలతో పాటుగా కాలు కి గాయాలు కావడం జరిగింది.. నిరుపేద గీత కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని శివశంకర్ గౌడ్ డిమాండ్ చేస్తున్నారు

# శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలం



గణపురం/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయం లో.,ఏప్రిల్ 6వ, తారీకు నిర్వహించనున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం సీతారాముల కళ్యాణ మహోత్సవాని, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ ఆదివారం నిర్వహించబోనున్న సీతారాముల కల్యాణ మహోత్సవాలలో భాగంగా మొదటిగా ఆలయంలో వేద పండితుల చేత తొలక్కం పారాయణం జరుగుతుంది ఏప్రిల్ 6 వ తారీకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు . తదుపరి హెూమాలు అదేవిధంగా గ్రామ పర్యటనలో భాగంగా రథయాత్ర నిర్వహించడం జరుగుతుంది ఏప్రిల్ 11 వ తారీకు నాగబెల్లి తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి అని తెలిపారు.

**ఆలయ అభివృద్ధికి నగదు అందజేత**

రామాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు మునునూరి నరేష్, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది . అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు అమరాజి మొగిలి జ్ఞాపకార్థం కుమారుడు అమరాజి సతీష్,



ఆలయ అభివృద్ధి కొరకు 10, వేల 116 రూపాయలను ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన గౌడ్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ మాదాసు మొగిలి దయ్యాల భద్రయ్య పాండవుల భద్రయ్య మోటపోతుల రాజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్లకు వివాహాలు జరిపితే 1098 కి కాల్ చేయండి



సత్తుపల్లి/ఏప్రిల్ 3(జర్నలిస్ట్ వార్త):మైనర్లకు వివాహాలు జరిపితే 1098 కి కాల్ చేయ్యాలని స్పెషలాఫీసర్ సునీల్ రెడ్డి, సిడిపిఓ కనకదుర్గ అన్నారు. గురువారం సత్తుపల్లి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని పట్టణంలోని జవహర్ నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడబిడ్డకు జన్మనిచ్చిన మామిళ్ల నరసమ్మ, వీరబాబు దంపతులను స్పెషలాఫీసర్ సునీల్ రెడ్డి, సిడిపిఓ కనకదుర్గ, సూపర్వైజర్ మహాలక్ష్మి సన్మానించారు. కిషోర బాలికల వివాహ వయసు 18 ఏళ్ల నిండిన తర్వాత పెళ్లి చేయాలని, మైనర్లకు వివాహాలు జరిపితే 1098 కాల్ చేయాలన్నారు.



# కల్లూరుమండలంలో అకాలవర్షం

కల్లూరు/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండలం లో గురువారం సుమారుగా రాత్రి 10.40 గంటలకు సమయం లో జల్లులు మొదలైంది,జల్లులు కాస్త పెద్ద వర్షం గాకురిసింది.ఈ అకాల వర్షం వల్ల వరి ధాన్యం,మిరప, కల్లాల మీద ఉన్న రైతులు తడిచి పోయాయి ,ఈ వర్షం వల్ల మామిడి రైతులకు నష్టం వాటిలింది.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య



**నర్సంపేట/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని నర్సంపేట కురుమ సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి అన్నారు. గురువారం దొడ్డి కొమురయ్య 98 జయంతి వేడుకలను పురస్కరించుకొని నర్సంపేట డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్సంపేట కురుమ సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి. ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన కురుమ కులస్తులు డోలు చప్పులతో దొడ్డి కొమురయ్య కి నివాళులు అర్పించి పాలాభిషేకం చేయడం జరిగింది. తొలుత గా నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ వరంగల్లో ఏర్పాటు చేయుచున్న విమానాశ్రయానికి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు ఖరారు చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరిగింది. కార్యక్రమానికి ప్రత్యేక చొరవ చూపి దాత గా నిలిచిన అమ్మ కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కంకల రాజు, డివిజన్ స్థాయి కురుమ సంఘం పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ జేఏసీ మండల నూతన కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా మంద చిన్ను -ప్రధాన కార్యదర్శిగా ములుగురి స్వామి**



**చెన్నారావుపేట/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మాన్యశ్రీ పిడమర్తి రవి అన్న రాష్ట్ర అధ్యక్షులు బొల్లికొండ వీరేందర్ అన్న, కొడారి వినాయకరావు ,ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి నర్మెట యాదగిరి ,నర్సంపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొయ్యల భాస్కర్, మంద విజయ్ ఆధ్వర్యంలో మాదిగ జేఏసీ నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా తిమ్మరాయన్ పహాడ్ గ్రామానికి చెందిన మంద చిన్ను ,జోజిపేట నారాయణ తండా కు చెందిన ములుగురి స్వామి, ఉపాధ్యక్షులుగా ఎల్లాయిగూడెం గ్రామానికి చెందిన అర్కాల రాజేందర్, సహాయ కార్యదర్శి జల్లి గ్రామానికి చెందిన ఎర్ర సాగర్, ఉపాధ్యక్షులు జన్ను నరేష్, అమీనాబాద్ కార్యదర్శిగా ఖాదర్ పేట గ్రామానికి చెందిన తుమ్మలపల్లి అనిల్, కోనపురం గ్రామానికి చెందిన బుర్రి అశోక్, కోశాధికారిగా నియమించడం జరిగింది గౌరవ అధ్యక్షులుగా ఇసంపెల్లి ఐలయ్య, ముఖ్య సలహాదారులుగా కన్నం సత్య పుటికల ప్రభాకర్, ఈ కార్యక్రమంలో చింతల రాములు వడ్లకొండ సంజీవ సింగారపు విజయ్ వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు

# జయంతి ఉత్సవ కమిటీ చైర్మెన్ గా బిర్రు మహేందర్ మాదిగ

## -వైస్ చైర్మన్స్ గా మాంకాల యాదగిరి





వరంగల్ జిల్లా బ్యూరో /ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటి ఎన్నిక వరంగల్ జిల్లా లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జయ జయ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ 2025 ను స్థానిక జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఏప్రిల్ 5 డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి మరియు ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ని0ర్వహించడానికి ప్రజా సంఘాల సమక్షంలో షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారినీ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మహనీయుల జయంతులను, వారి ఆశయాలను కొనసాగించాలని,జయంతి ఉత్సవ కమిటీ చైర్మెన్ గా బిర్రు మహేందర్ మాదిగ, వైస్ చైర్మన్స్ గా మాంకాల యాదగిరి, మన్నె బాబురావు మాల, ఆరూరి కుమార్, కందికట్ల విజయ్ మాదిగ నమిండ్ల చిన్న స్వామి మాదిగ, యాడాల రావీందర్ పాలకుర్తి విజయ్ కుమార్,కట్ల రాజశేఖర్ మాదిగ, బొమ్మల్ల అంబేద్కర్, కమిటీ సభ్యులుగా ఉసిల్ల కుమార్, ఎనూట్ల రవీందర్, తరాల సందీప్, మేకల కరుణాకర్, వేల్పుల రవీందర్, బందేలా అరుణ్ కుమార్, గజవెల్లి ప్రభాకర్, బరిపట్ల రవి, ఈసంపేల్లి రాజు, గొలి సుధాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చెన్నారావుపేట/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని బాధిత కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ గురువారం రోజు పంపిణీ చేశారు.చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ హరియా నాయక్ తండా కి చెందిన బాధవత్ అమ్రు అనారోగ్యానికి గురై ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందారు.ఈ మేరకు బాధిత కుటుంబానికి అండగా సీఎం రిలీఫ్ ఫండ్ 14 వేల రూపాయల చెక్కుని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ మాజీ సర్పంచ్ తూటి పావనిరమేష్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్య వెంకన్న మాజీ వార్డు సభ్యుడు ఇస్లావత్ స్వామి నాయక్ నాయకులు బాధవత్ వీరు బాధవత్ పెద్ద వీరు భూక్య సురేష్ బాధవత్ బాలు నాయక్ తేజవత్ భద్రు మాలోత్ పూల్ సింగ్ ఇస్లావత్ వీరు నాయక్ లావుడ్యా రాం సింగ్ తేజవత్ శివ కిషోర్ కరెడ్ల శివ బీమా నాయక్ దేవా నాయక్ గొడిశాల రాజు మల్లు లచ్చిరామ్ మహిళలు భద్రమ్మ లక్ష్మీ ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నేరుగా రైతుబజార్ లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**-దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు**

**-మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం**

**-44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పున:నిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**





ఖమ్మం/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ప్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు.మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-రేషన్ కార్డు లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ**

**-యాసంగి సీజన్ లో రైతులకు బోనస్ చెల్లిస్తాం**

**-కస్నా తండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు**

**-ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో పర్యటించి బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండ గ్రామంలో కస్నాతండ - తోడేళ్ళ గూడెం రోడ్డు వయా మద్రికుంట వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా దీవెనలతో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా ఉండటంలో పాలేరు ప్రజల ఆశీర్వాదం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల 65 వేల 631 మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు.ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 670 కోట్ల రూపాయలు రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు.ఉగాది పర్వదినం నుంచి రేషన్ కార్డు ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల జారీ చేస్తామని అన్నారు. పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, శ్రీరామ నవమి తర్వాత కస్నా తండా లో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. కస్నాతండ - తోడేళ్ళ గూడెం రోడ్ వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, కస్నా తండా నుంచి ములకలపల్లికు 3 కోట్ల 74 లక్షల మంజూరయ్యాయని రాబోయే వారం రోజులలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.కస్నాతండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల విలువ గల పనులు మంజూరు చేసుకున్నామని, వీటిని క్రమపద్ధతిలో పూర్తి చేసుకుందామని అన్నారు. కమ్యూనిటీ హాల్, పల్లె దవాఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేడు అనేక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారని, విద్య , వైద్యం, వ్యవసాయ రంగాలలో ప్రజల సంక్షేమం కోసం దృష్టి సారించారని అన్నారు. వరదల సమయంలో 3 రోజుల వ్యవధిలో పది వేల రూపాయల పరిహారం అందించడం జరిగిందని





కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

## అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది

## డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్



హైదరాబాద్,,ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటు-న్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# పీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త

## ఇక ఉచితంగా నామినీ చేర్పులు,మార్పులు

న్యూఢిల్లీ,, ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీపీఎఫ్ ఖాతాలో నామినీ పేరును అప్ డేట్ చేయడానికి లేదా జోడించడానికి ఇకపై ఎటువంటి ఫీజు ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ లో నామినీ మార్చుకునేందుకు ఇకపై ఛార్జీలుండవు అని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఖాతాలలో నామినీ వివరాలను సవరించడం కోసం ఆర్థిక సంస్థలు ఛార్జీలు విధిస్తున్నాయని ఇటీవల తమ దృష్టికి వచ్చిందని ఆర్థిక మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్, 2018లో ఏప్రిల్ 2, 2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అవసరమైన మార్పులు చేయబడ్డాయి, ఖాతాలకు నామినీల మార్పుపై ఛార్జీని తొలగించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా.. చిన్న పొదుపు పథకాలకు నామినేషన్ రద్దు లేదా మార్పు కోసం రూ. 50 రుసుము రద్దు చేయబడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంటు-లో ఆమోదించబడిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 నిబంధనల ప్రకారం, ఇప్పుడు బ్యాంకు ఖాతాదారుల డబ్బు, లాకర్ల చెల్లింపు కోసం నలుగురు వ్యక్తులను నామినీలుగా చేర్చుకోవడానికి అనుమతిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు.

# పెళ్లి విషయంలో ప్రదీప్ క్లారిటీ



బుల్లితెర యాంకర్ గా బాగా పాపులర్ అయిన ప్రదీప్ మాచిరాజు ఇప్పటికీ బ్యాచిలర్ గానే కంటిన్యూ అవుతున్నాడు. అయితే గత కొంత కాలంగా ప్రదీప్ పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ప్రదీప్ ఓ రాజకీయ నాయకురాలితో ప్రేమలో ఉన్నాడని, ఆమెనే పెళ్లి చేసుకోబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ప్రదీప్ ను అడగ్గా సమాధానం చెప్పాడు. టైమ్ వచ్చినప్పుడు పెళ్లి చేసుకుంటానని చెప్తున్న ప్రదీప్, తాను ప్రస్తుతానికైతే పెళ్లి గురించి ఎలాంటి ప్లాన్స్ చేసుకోలేదని, ఇప్పుడైతే తన టార్గెట్, ఫోకస్ మొత్తం కెరీర్ పైనే ఉందని, ముందు కెరీర్ లో సెటిల్ అయి ఆ తర్వాత లైఫ్ లో సెటిల్ అవాలనుకున్నట్టు చెప్పాడు. తాను ఫిక్స్ చేసుకున్న టార్గెట్ కు చేరుకోవడానికి కొంత లేటయిందని, అందుకే తన లైఫ్ లో మిగిలిన విషయాలను కూడా లేటవుతూ వస్తున్నాయని ప్రదీప్ చెప్పుకొచ్చాడు. సరైన టైమ్ వచ్చినప్పుడు అన్నీ సరిగ్గానే జరుగుతాయంటున్న ప్రదీప్, పొలిటీషియన్ తో పెళ్లి గురించి మాట్లాడుతూ తాను కూడా ఆ వార్తలు విన్నానని, అప్పట్లో రియల్ ఎస్టేట్ ఫ్యామిలీకి చెందిన అమ్మాయితో తన పెళ్లి అన్నారని, ఇప్పుడు రాజకీయ నాయకురాలితో అంటున్నారని, తర్వాత ఏదొక క్రికెటర్ తో పెళ్లి అంటారేమో అని, అవన్నీ కేవలం రూమర్లేనని అన్నాడు. ఆర్జేగా కెరీర్ ను మొదలుపెట్టిన ప్రదీప్ తర్వాత యాంకర్ గా ఆ తర్వాత నటుడిగా పలు సినిమాలు చేశాడు. తర్వాత 30 రోజుల్లో ప్రేమించడం ఎలా అనే సినిమాతో హీరోగా మారి ఇప్పుడు తన రెండో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యాడు. ప్రదీప్ హీరోగా నటించిన రెండో సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఏప్రిల్ 11న రిలీజ్ కానుందిఈ సినిమాతో నితిన్, భరత్ డైరెక్టర్లుగా టాలీవుడ్ కు పరిచయమవుతున్నారు. ఈ సినిమాలో దీపికా పిల్లి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా సక్సెస్ విషయంలో ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్న ప్రదీప్ ప్రస్తుతం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ప్రమోషన్స్ లో బిజీగా ఉంటూ అడిగిన ప్రతీ ఒక్కరికీ ఇంటర్వ్యూలిస్తూ సినిమా గురించి, తన కెరీర్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్తూ వార్తల్లో నిలుస్తున్నాడు.

# అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నా సార్ జాంబీ మూవీ



హైదరాబాద్/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
హైదరాబాదులో అనేక ప్రాంతాలలో షూటింగ్ పూర్తి చేసుకొని త్వరలో ప్రజలముందుకి
సార్ జాంబీ సినిమా రానున్నట్లు హీరో గూడు గుంట్లమహేష్ గురువారం తెలిపారు. ఈ సినిమాకి రచనా దర్శకత్వం ఎన్ ఎన్ రాజు, ప్రొడ్యూసర్స్ ఎం నాగేశ్వరరావు, ఎన్ ఎన్ రాజు , డి.ఓ.పి:- ఎం.ఎన్ రావు, మ్యూజిక్ డైరెక్టర్ జి. డేవిడ్ ,ఎడిటర్ డి.నరేష్, లిరిక్స్ అనిశెట్టి సాంబ, పీఆర్వో అప్పాజీ.ధీరజ్, ఎస్.ఎఫ్.ఎక్స్- వి.ఎఫ్.ఎక్స్ వంశీ.కందాల, 5.1మిక్సింగ్ శ్రీనివాసరావు.కె, లైన్ ప్రొడ్యూసర్ రోహన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ దేవాన్స్, పోస్ట్ ప్రొడక్షన్-విజన్ స్టూడియో ద్వారా నియమించినట్లు తెలిపారు. అతి త్వరలో ప్రేక్షకుల ముందుకు వస్తుందని,ఈ సినిమాని ప్రజలు ఆదరించాలని మనస్ఫూర్తిగా కోరారు.

# చికెన్ @260



- వారం క్రితం రూ.180
- వీడిన వైరస్ భయాలు
- మార్కెట్లో చికెన్ కొరతలి
- క్రమేపి పెరుగుతున్న ధరలు
- రూ.300 చేరే అవకాశం

పర్వతగిరి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
బ్రైలర్ కోడి ధర కొండెక్కుతోంది. వారం క్రితం వరకు రూ.180 ఉన్న ధర ప్రస్తుతం రూ.260 కి చేరింది. బర్డ్ ఫ్లూ వైరస్ భయంతో ఇన్నాళ్లుగా చికెన్ జోలికి వెళ్ళని ప్రజలు క్రమంగా వైరస్ భయాలు తొలగిపోవడంతో చికెన్ విరివిగా ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు వేసవికాలం కావడంతో ప్రస్తుతం మార్కెట్లో చికెన్ కొరత నెలకొంది. వేసవికాలంలో కోళ్ల లభ్యత తక్కువగా ఉండడంతో ప్రస్తుతం రూ.260 నడుస్తున్న చికెన్ ధర క్రమేపీ రూ.300 వరకు ఎగబాకే అవకాశం వుంది. ఇన్నాళ్లు వైరస్ భయంతో చికెన్ తినాలంటే వెనకడుగు వేసిన ప్రజలు ఇప్పుడు ధరల భయంతో వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

### వారం క్రితం రూ.180

ఉగాది పండుగ ముందు వరకు చికెన్ ధరలు రూ.160 నుంచి రూ.180 మధ్యలో కొనసాగాయి. ఉగాది పర్వదినం మొదలుకొని చికెన్ రేట్లు అమాంతంగా పెరిగాయి. రూ.240 పెరిగి ప్రస్తుతం రూ.260 వద్ద స్థిరపడింది. గతంలో వైరస్ భయంతో చికెన్ కొనాలంటేనే జనాలు వెనకడుగు వేశారు. చాలామంది కోడిగుడ్ల సైతం కొనుగోలు చేయలేదు. దీంతో ధరలు భారీగా పతనమయ్యాయి.

### వీడిన వైరస్ భయాలు

ఆంధ్రప్రదేశ్ లో బర్డ్ ఫ్లూ వైరస్ తీవ్రంగా ఉండడంతో మన రాష్ట్రంలో సైతం వైరస్ ప్రవేశించిందని సామాజిక మాధ్యమాల్లో తీవ్రంగా ప్రచారం జరిగింది. దీంతో ప్రజలు చాలా రోజుల వరకు చికెన్ జోలికి వెళ్లలేదు. కానీ రోజులు గడుస్తున్న మన దగ్గర వైరస్ ప్రభావం లేకపోవడంతో క్రమంగా వైరస్ భయాలు వీడిపోయాయి. దీంతో ప్రజలు చికెన్ తినడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

### రూ.300 చేరే అవకాశం

%వైరస్ భయంతో పౌల్ట్రీ రైతులు కోళ్లను పెంచలేదు. దీనికి తోడు ప్రస్తుత వేసవిలో ఎండ వేడిమికి కోళ్లు అధికంగా మృత్యువాత పడతాయి. దీంతో మార్కెట్లో చికెన్ కొరత తీవ్రమైంది. ప్రస్తుతం రూ.260 దగ్గర కొనసాగుతున్న చికెన్ ధర రానురాను రూ.300 వరకు చేరే అవకాశాలు ఉన్నాయి. వైరస్ భయంతో చికెన్ తినాలంటే వెనకడుగు వేసిన ప్రజలు, ప్రస్తుతం రేట్ల భయంతో వెనకడుగు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చికెన్ సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతుందంటే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్





ఆత్మకూరు/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గ్రామ విధుల్లో పర్యటించారు. గురువారం కార్యక్రమ సందేశాన్ని ప్రజలకు, నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం అని, ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం కార్యక్రమాలు జరుపుకుంటున్నామని, గ్రామంలో గ్రామ, మండల నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం భద్రకాళి చెరువు పూడికతీత పనులను కుడా పివో అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మట్టి తరలింపు ప్రక్రియను అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేసేలా చూడాలని అన్నారు.

# మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్లో అప్పగించాలి,

## -ఎస్సై రేఖఅశోక్



గణపురం/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త): ఎవరికైనా ఇతరులై మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్లో అప్పగించాలని ఎస్సై రేఖఅశోక్అన్నారు.గణపురం మండల కేంద్రంలోఇటీవల కాలంలో
కర్కపల్లి గ్రామానికి చెందిన తూముల రాకేష్ వివో మొబైల్, బుర్రకాయలగూడెం గ్రామానికి చెందిన బూర రాములు ఒప్పో మొబైల్, గణపురం(ము) గ్రామానికి చెందిన దండుగుల గణేష్ పోకో ఎం6 ప్రో మొబైల్, కొండాపూర్ గ్రామానికి చెందిన మామిడి జనార్దన్ ఇకయే మొబైల్, బుద్దారం గ్రామానికి చెందిన మహమ్మద్ షబానా ఒప్పో మొబైల్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో తమ మొబైల్ ఫోన్లు పోయాయని దరఖాస్తు ఇవ్వగా, గణపురం పోలీస్ వారు అట్టి మొబైల్ ఫోన్ లను సెయిర్ పోర్టల్ ద్వారా గుర్తించి గురువారం తూముల రాకేష్, బూర రాములు, దండుగుల గణేష్, మామిడి జనార్దన్, మహమ్మద్ షబానా లకి అప్పగించారు.ప్రజలకి, ఎవరికైనా మొబైల్స్ దొరికితే పోలీస్ స్టేషన్ ల లో అప్పచ్చెప్పలని, ఇప్పుడున్న అధునాతన టెక్నాలజీ నీ ఉపయోగించి మొబైల్స్ నీ సులువుగా గుర్తించవచ్చు అని, దొరికిన మొబైల్స్ తమ వద్ద ఉంచుకోకుండా పోలీస్ స్టేషన్ లో అప్పగించి మంచి మనుసు చాటుకోవాలని ఎస్సై ఆర్ అశోక్ తెలిపారు



# విద్యా రంగానికి పెద్ద పీఠం

## సత్తుపల్లి లో ప్రభుత్వం నర్సింగ్ కళాశాల శంకుస్థాపన-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





సత్తుపల్లి/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్ద పీఠం వేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్అన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతన ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవనంకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్రఉప ముఖ్య మంత్రి వర్యులు బట్టికి,వ్యవసాయం శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరావు కి,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. నర్సింగ్ కాలేజీ నిర్మాణం చేపట్టటం ఎంతో సంతోషంగా వుంది అని, విద్యా వైద్య రంగంలో రాణించి జీవితంలో స్థిరపడాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్బాబు ,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, కంటే నాగలక్ష్మి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, పద్మ జ్యోతి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీను,చల్లగుళ్ల కృష్ణారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు,కమల్ పాషా, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరియు సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేయడమే లక్ష్యం

## - ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్



కల్లూరు/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం మని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ అన్నారు. గురువారం పుల్లయ్య బంజార గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఎమ్మెల్యే మట్టా రాగమయి ప్రారంభోత్సవంచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కేందలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. రైతుల శ్రేయస్సు కొరకు రేవంత్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో దాదాపు 800 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూనే, అదనంగా బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోని తెలంగాణదే అన్నారు. ఖమ్మం జిల్లాలో 136 కోట్ల రూపాయల బోనస్ వస్తే, సత్తుపల్లి నియోజకవర్గానికి 76 కోట్ల రూపాయలు రాగా అందులో కల్లూరు మండలానికి 21 కోట్ల 16 లక్షల బోనస్ వచ్చిందని అన్నారు. గతంలో నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతూ పంటలు పండించారని ప్రస్తుతం జిల్లాకి కృష్ణా జలాలతో పాటు,గోదావరి జలాలు కూడా తోడై పంటలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పండించేందుకు సహకరించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రానున్న రోజుల్లో కల్లూరు రూపురేఖలే మారనున్నాయని అన్నారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్,అంతేకాకుండా ఐటిఐ కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని, త్వరలో పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నమని అన్నారు. మేజర్ పంచాయతీని మున్సిపాలిటీ చేయడం ,15 నెలల్లోన అనుకున్న దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేశామని, రానున్న మూడున్నర సంవత్సరాలలో మంత్రుల సహకారంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి చూపించడం జరుగుతుందని అర్హులందరూ కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ ,తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రూప ,ఏ పి ఎం బీరవల్లి రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి

## -ఎంఈవో బైరి సరళ





**చెన్నారావుపేట/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):**
విద్యార్థులు చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని ఎంఈవో బహిరి సరళ అన్నారు. గురువారం కేజీబీవీ చెన్నారావుపేట పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి బి.సరళ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆడిట్లో భాగంగా సందర్శించడం జరిగింది. పాఠశాల స్టోర్ రూమ్,కిచెన్ షెడ్,తరగతి గదులను పరిశీలించారు . కస్తూరిభా పాఠశాల విద్యార్థులు సాధించినటువంటి విజయాలను ప్రచురించినటువంటి పుస్తకము కస్తూరి విజయమును విద్యార్థులకు అందజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులందరూ ఈ విజయ గాధలను చదివి ఇన్స్పిరేషన్ గా తీసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని ఎం.జ్యోతి, ఉపాధ్యాయులు షహీన,రజిత, రజని,పల్లవి,రజిని, స్వప్న పాల్గొన్నారు.

# బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుంది

## -మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్



గణపురం/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్ అన్నారు.గురువారం గణపురం మండలం మైలారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీజీ,డా.బి .ర్ . అంబేద్కర్,రాజ్యాంగ పిటికలకు పూలమాలలు వేసి నినాదాలు చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేందర్,కార్యక్రమ మండల ఇన్చార్జి పంతకాని సమ్మయ్య (మాజీ ఎంపీపీ కాటారం) బ్లాక్ అధ్యక్షుడు సుందర్ల మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ,అణగారిన వర్గాల హక్కులు కాలరాస్తున బీజేపీ వైఖరి నశించాలని నినదించారు. భారత రాజ్యాంగమును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆద్వర్యంలో నెల రోజులు మండల వ్యాప్తంగా జరిగే యాత్రలో పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు,విద్యావంతులు పాల్గొని విజయంతం చేయాలని కోరారు.మైళారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మయ్య నాయక్,మాజీ జడ్పీటీసీ రాజయ్య,మహిళా అధ్యక్షురాలు అరుణ,గ్రామ అధ్యక్షురాలు సంధ్య,లచిరెడ్డి తదితరులు ఈ కార్ర్యమంలో పాల్గొన్నారు.

# డాన్ బోస్కో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే





తల్లాడ/ఏప్రిల్3(జర్నలిస్ట్ వార్త):
తల్లాడ మండలం పినపాక- అంబేడ్కర్ నగర్ శివారులోని డాన్ బోస్కో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా
58 యు. కె. జి చిన్నారులకు, 51 మంది 5 వతరగతి విద్యార్థులకు ఘనంగా పట్టభద్ర పూరితమైన, ప్రవేశోత్సవ వేడుకలు కన్నులకు విందుగా జరిగాయి. ఈ మధురమైన సందర్భంలో పైన పేర్కొన్న విద్యార్థులు పట్టభద్ర దుస్తులతో కూడిన నిలువు అంగీనీ, టోపీని, సర్టిఫికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్, రెక్టర్ ఫాదర్ . వై. ప్రదీప్ రెడ్డి, యాజమాన్య గురువులు, బోధక ఉపాధ్యాయులైన ఫాదర్. జోసఫ్ , ఫాదర్ రవి ,సమక్షంలో సభా ముఖంగా స్వీకరించారు. అన్ని రకాల పరీక్షలలో రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. అదేవిధంగా ఈ మధురమైన సందర్భంలో 10 వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించి వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు కృతజ్ఞతా పూర్వకంగా యాజమన్యమునకు 20,000 రూపాయల ఖర్చుతో కూడిన 8 సిమెంట్ బెంచీలను అందచేసారు. అతిథుల సందేశాల అనంతరం సాంస్కృతిక నృత్యాలతో ఇతర విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఇతర శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.